శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## గవర్నర్ అశోక్ గజపతి రాజును సన్మానించిన ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు రూరల్, ఆగష్టు 1, ప్రభాతవార** ఇటీవల గోవా గవర్నర్‌గా నియమితులైన మాజీ టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతి రాజుని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సన్మానించారు. కేంద్రం అశోక్ గజపతి రాజును ఇటీవల గోవా గవర్నర్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం ఢిల్లీ విమానాశ్రయంలో అశోక్ గజపతి రాజు దంపతులను కలిసిన ఎంపీ వేమిరెడ్డి ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించారు. గోవా గవర్నర్ గా నియమితులు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. దేశానికి మరిన్ని సేవలు అందించాలని ఎంపీ వేమిరెడ్డి ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని కించపరిచిన వ్యక్తికి పరామర్శలా..? సీఎం



**నెల్లూరు, ఆగష్టు 1, ప్రభాతవార్త -వైద్యం** గౌరవ ప్రదమైన వ్యక్తి ప్రభాకర్‌రెడ్డి సతీమణి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచిన మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డిని పరామర్శించిన జగన్‌మోహన్‌రెడ్డి లాంటి వ్యక్తి రాజకీయాల్లో అవసరమా అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. శుక్రవారం కడప జిల్లా జమ్ములమడుగులో పింఛన్ పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడారు. నాయకులు తప్పు చేస్తే ఖండించాల్సింది పోయి పరామర్శలు దేనికని అన్నారు. నువ్వు ఇంకా భాగా తిట్టు.. మాట్లాడు, నేనున్నాను అనే భరోసా ఇచ్చిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. ఒక మహిళను విమర్శిస్తే నాయకుడిగా ఉన్న వ్యక్తి దాన్ని ఖండించాలి, కట్టడి చేయాలి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలా కాకుండా వదిలేస్తే పరిస్థితి అదుపు తప్పుతుందన్నారు.

## రైతు సంక్షేమమే ధ్యేయంగా అన్నదాతా సుఖీభవ

**- పిఎం కిసాన్ పథకాన్ని అమలు - జిల్లా కలెక్టరేట్ ఓ. ఆనంద్**



**నెల్లూరు కలెక్టరేట్, ఆగష్టు 1, ప్రభాతవార్త** మన జిల్లాలో అన్నదాత సుఖీభవ మొదటి విడతలో మొత్తం 1,95,866 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున మొత్తం 97.933 కోట్లు రూపాయలు ఆర్థిక సహాయం లభించనుందని తెలిపారు. అదే విధంగా పి యం కిసాన్ 20వ విడత కింద జిల్లా వ్యాప్తంగా 1,68,350 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.2,000 చొప్పున 33.67 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం లభించనుందన్నారు. ఈ పథకం రాష్ట్ర స్థాయి ప్రారంభ కార్యక్రమం ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలోని దర్శి నియోజకవర్గం పరిధిలోని ఈస్ట్ వీరయ్యపాలెం గ్రామంలో ఆగస్టు 2న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం జరుగనుందని, అలాగే రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలు మరియు అన్ని రైతు సేవ కేంద్రాల్లో ఈ కార్యక్రమం జరగనుందని వివరించారు. అలాగే జాతీయ స్థాయి కార్యక్రమాన్ని ఆగస్టు 2న ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు వారణాసిలో ఉదయం 11 నుండి 12 గంటల మధ్య ప్రారంభించనున్నారని తెలిపారు. దీనిద్వారా సాగుదారుల కుటుంబాలు అనగా స్వంతంగా సాగు భూమిని కలిగిన రైతు కుటుంబాలు మరియు ఆర్ఓఎఫ్ఆర్ భూములు సాగుచేసే కుటుంబాలకు రూ.20,000 వార్షికంగా ప్రయోజనం లభిస్తుంది. ఇందులో రూ.6,000 కేంద్ర ప్రభుత్వం నుండి పీఎం కిసాన్ పథకం ద్వారా, రూ 14000 రాష్ట్ర ప్రభుత్వం నుండి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లభిస్తుందని తెలిపారు. ఈ విడతలో ప్రతి రైతుకు ఏడిఎస్‌బి కింద 5 వేలు, పీఎం కిసాన్ కింద 2 వేలు కలిపి మొత్తం 7 వేల ఆర్థిక సహాయం లభిస్తుందని తెలిపారు. ఒకవేళ ఈ విడత లో అర్హత కల్గిన రైతులు ఆర్థిక సహాయం పొందనట్లయితే మీ సమీపంలో ఉన్న రైతు సేవకేంద్రము ను సంప్రదించి అవసరం అయిన పత్రాలు సమర్పిస్తే మలివిడత లో మొత్తం పొందవచ్చునని వివరించారు. అలాగే 2025 – 26 సంవత్సరానికి సంబంధించిన నియోజకవర్గాల వారీగా, అన్నదాత సుఖీభవ –మొదటి విడత మరియు పీఎం కిసాన్ 20వ విడత లబ్ధిదారుల వివరాలను పట్టిక ద్వారా అందజేయడమైనది.

## ప్రతి నెలా ఒకటో తేదిన రాష్ట్రంలో పెన్షన్ల పండుగ



**బుచ్చి ఆగష్టు 1 ప్రభాతవార్త** పెన్షన్ల పంపిణిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చరిత్ర సృష్టించారని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా ప్రశంసించారు. 4 వవార్డులో మస్తాన్‌రావు నగర్‌లో ఆమె పెన్షన్లు పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. లబ్దిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి పెన్షన్లు పంపిణి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 68 లక్షల మంది లబ్దిదారులకు పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచి వృద్దులకు 4 వేలు, వికలాంగులకు 6 వేలు, మంచానికి పరిమితమైన వికలాంగులకు 15 వేలు అందిస్నుట్లు ఆమె చెప్పారు. కోవూరు నియోజకర్గం, బుచ్చి నగర పాలక పంచాయితీ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కమీషనర్ బాలకృష్ణా, తెలుగుదేశం నాయకులు మహేంద్రరెడ్డి, సుబ్బారెడ్డి సచివాలయ సిబ్బంది పాల్గోన్నారు.

## పెన్షన్ల పంపిణిలో ఆంధ్రరాష్ట్రం అగ్రస్ధానంలో ఉంది



**బుచ్చి ఆగష్టు 1 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనల మేరకు, బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ లోని శాంతినగర్‌లో స్పౌస్ వితంతువులకి ఎన్‌టిఆర్ భరోసా కానుకను, పెన్షన్లను మహిళలకు వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్, యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ దస్తగిరి, టిడిపినాయకులు హరి, పఠాన్ మహబూభాషా స్థానిక సచివాలయ సిబ్బంది పంపీణి చేశారు. ఈ సందర్భంగా శివకుమార్‌రెడ్డి మాట్లాడుతు భారతదేశంలో ఇంత పెద్దఎత్తున పెన్షన్లు ఇచ్చేది ఒక్క ఆంధ్రరాష్ట్రంలోనే అని ఆయన స్పష్టం చేశారు.

## అవయవదానంతో 8 మందికి పునర్జన్మ

### జీవన్ దాన్ ఏపీ చైర్మన్ డాక్టర్ రాంబాబు



**నెల్లూరు, ఆగష్టు 1, ప్రభాతవార్త – వైద్యం** అవయవ దానం చేయడం వల్ల ఎనిమిది మందికి పునర్జన్మ లభిస్తుందని జీవన్ దాన్ ఏపీ చైర్మన్ డాక్టర్ రాంబాబు పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని డాక్టర్ శుభం కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం సాయంత్రం అవయవదానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అవయవదానంపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. శనివారం నెల్లూరు అపోలో హాస్పిటల్‌లో అవగాహన క్యాంపు ఉంటుందని ఈ సందర్భంగా బ్రెయిన్ డెడ్ అంటే ఏమిటి అవయవ దానాన్ని చట్టబద్దంగా ఏవిధంగా చేయాలి అనే అంశాలను వివరిస్తారన్నారు. మూడవ తేదీ నేషనల్ ఆర్గాన్ డొనేషన్ డేను పురష్కరించుకుని స్థానిక వీఆర్సీ సెంటర్ నుంచి ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. నెల్లూరు జీజీహెచ్‌లో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జీవన్ దాన్ సంస్థలో ఇప్పటికే 4733 మంది అవయవాల కోసం రిజిస్టర్ చేసుకుని ఉన్నారన్నారు. మెడికవర్ క్లస్టర్ హెడ్ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ అవయవ దానంపై నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. అపోలో హాస్పిటల్ డీఎంఎస్ శ్రీరామ్ సతీష్ యూనిట్ హెడ్ బాలరాజు, కిమ్స్ సీఓఓ డాక్టర్ సతీష్, నారాయణ ఏజీఎం శేఖర్‌రెడ్డి, మెడికవర్ సురేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలువాయి ఎంఇఒగా పద్మనాభం



**కలువాయి ఆగష్టు 1 ప్రభాతవార్త** కలువాయి మండల విద్యాశాఖాధికారి-1 గా పి.పద్మనాభం శుక్రవారం బాద్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా మండలంలోని ఉపాధ్యాయులకు సిఆర్ ఎంపిలకు, ఆఫీస్ సిబ్బందికి, అదే విధంగా విద్యార్థులను ఉన్నతస్ధాయికి వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్బంగా పద్మనాభం అన్నారు. కుల్లూరు జిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న పద్మనాభం ఎంఇఒగా భాద్యతలు చేపట్టిన అనంతరం ఎంఇఒ-2 శేషగిరిరావు, సిఆర్ఎంపిలు ఈ సందర్బంగా ఆయనను ఘనంగా సన్మానించారు.

## మెట్టప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యం : మంత్రి ఆనం







**ఆత్మకూరు, ఆగష్టు 1, ప్రభాతవార్త :** మెట్టప్రాంత నిరుద్యోగ యువతకు మంచి భవిషనయత్‌ను అందించి ఈప్రాంత సమగ్ర అభివృద్ధికి బాటలు వేయడమే లక్ష్యంగా మెగా జాబ్‌మేళాను నిర్వహించామని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఆత్మకూరు ఆంధ్రా ఇంజనీరింగ్ కళాశాలలో మంత్రి ఆనం సారధ్యంలో మెగా జాబ్‌మేళాను అట్టహాసంగా నిర్వహించారు. తొలుత మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుంద్రా సతీష్‌రెడ్డి , జిల్లా కలెక్టర్ ఆనంద్ జ్యోతి ప్రజ్వలనతో జాబ్‌మేళాను ప్రారంభించారు.

**మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ** కెంపెనీల చుట్టూ తిరగకుండా కంపెనీలే మనముందుకొచ్చి ఉద్యోగాలి చ్చేలా మెగా జాబ్‌మేళాకు శ్రీకారం చుట్టామని, ఇంతటి గొప్ప సువర్ణ అవకాశాన్ని నిరుద్యోగ యువత అందరూ సద్వినియోగం చేసుకోవాల న్నారు. జిల్లాలో ఇంత పెద్ద జాబ్‌మేళా గతంలో ఎప్పుడూ జరగలేదని, ఆత్మకూరు చరిత్రలో నిలిచేలా మెగా జాబ్‌మేళాను ఏర్పాటు చేశామన్నారు. రెండు రోజులపాటు ఈ జాబ్‌మేళా ను నిర్వహిస్తామన్నారు. సుమారు 90 కిపైగా రాష్ట్ర, జాతీయ స్థాయి కంపెనీలు ఈ మేళాలో పాల్గొంటున్నాయని, సుమారు 3వేలకు పైగా యువతీ యువకులు రిజిష్ట్రేషన్లు చేసుకొని జాబ్‌మేళాలో పాల్గొంటున్నార న్నారు. నిర్దిష్ట ప్రక్రియల మేరకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆన్‌లైన్, స్పాట్ రిజిస్ట్రేషన్‌లు, విద్యార్హతల పరిశీలన, కంపెనీల ఎంపిక, ఇంటర్వ్యూలు, స్పాట్ అపాయింట్‌మెం ట్‌లు వంటి దశల వారీగా ఎంపిక పూర్తిచేస్తున్నార న్నారు. మెట్ట ప్రాత నిరుద్యోగ యువత బంగారు భవిష్యత్తు కోసం గుంద్రా సతీష్‌రెడ్డి సంపూర్ణ సహకారంతో జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రత్యేక చొరవతో ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశామన్నారు. జాబ్‌మేళాకడ వచ్చిన ప్రతి ఒక్కరికి ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

❖ **రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుంద్రా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ** మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గొప్ప సంకల్పంతో ఈ జాబ్‌మేళాకు శ్రీకారం చుట్టారన్నారు. పదేపదే జాబ్‌మేళాపై తనతో మాట్లాడుతూ ఎక్కువ కంపెనీలు వచ్చేలా కృషి చేశారని, అధికారులు, కార్యకర్తలతో సమీక్షలు నిర్వహించి అందరిని సమన్వయం చేసుకుంటూ అన్నీ తానై ముందఉకు నడిపించారన్నారు. నిరుద్యోగ యువత అందరూ మన ఇంటి ముందుకు వచ్చిన ఉద్యోగాలను సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్ పొందాలని పిలుపునిచ్చారు. సుమారు 30కిపైగా కంపెనీలు ఈ జాబ్‌మేళాలో పాల్గొంటు న్నాయని ప్రతి ఒక్కరూ ఈ అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వెనుకబడిన మెట్టప్రాంత ంలోని యువతీ యువకులు అంగ్లభాష నైపుణ్యంలో కొద్దిగా వెనుకబడి ఉంటారే గానీ ఉద్యోగాల్లో కష్టపడి పనిచేసి తమ సామర్థ్యాలను నిరూపించుకుంటారన్నారు.

❖ **జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ** జిల్లాలో ఇప్పటి వరకు నిర్వహించిన పలు జాబ్‌మేళాల్లో దాదాపు 2వేల మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. మనముందుకొచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని , జీతం తక్కువని, చిన్న ఉద్యోగమని చూడకఉండా మనల్ని వెతుక్కుంటూ వచ్చిన ఉద్యోగంలో చేరి మంచి ప్రావీణ్యం సంపాదిస్తే కొద్దికాలంలోనే ఉన్నతస్థితికి చేరుకోవచ్చాన్నారు. చేరిన ఉద్యోగంలోకష్టపడి పనిచేసి మంచి అనుభవం సాధిస్తే ఉన్నత పదవులు తప్పక వరిస్తాయన్నారు. ఈ జాబ్‌మేళాలో ఉద్యోగాలు పొందిన వారందరూ తప్పకుండా ఉద్యోగాల్లో చేరాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఇదే విధమైన స్ఫూర్తితో జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాల్లో జాబ్‌మేళాలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మెన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర టిడ్కో చైర్మెన్ వేములపాటి అజయ్, ఎపి ఇన్‌లాండ్ అథారిటీ చైర్మెన్ డాక్టర్ జడ్.శివప్రసాద్, ఆర్టీసి జోనల్ చైర్మెన్ సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి, ఎన్‌డిసిసి బ్యాంక్ చైర్మెన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, ఆర్‌డిఒ పావని, తహసిల్దార్ పావని, తహసిల్దార్ పద్మజ, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



**కోవూరు, ఆగష్టు 1 ప్రభాతవార్త :** రాష్ట్రంలో పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని వారికి అవసరమైన రీతిలో సుపరిపాలన అందించే సామర్థ్యం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మాత్రమే ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని చెర్లో గాంధీ గిరిజన కాలనీలో శుక్రవారం ఆమె ఇంటింటికీ వెళ్లి పంఛన్ల పంపిణీ చేపనట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకవైపు రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా ప్రతి నెల క్రమం తప్పకుండా 1వ తేదినే పింఛన్ అందజేస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందన్నారు. 1వ తేది ఆదివారం అయినా సెలవు దినం అయినా ముందురోజే పింఛన్ పంపిణీ చేస్తూ మానవత్వం చాటుకున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబే అన్నారు. గతంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 250 రూపాయలు పింఛన్ ప్రారంభిస్తే దానిని నేడు చంద్రబాబు నాయుడు 4 వేలకు పెంచారన్నారు. కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా వితంతువులకు 789 కొత్త పింఛన్లు మంజూరయ్యాయని, వాటిని ప్రస్తుతం అందజేయడం జరిగిందన్నారు. ఎన్నికల ముందు చేసిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం, మూడు ఉచిత సిలిండర్లు పంపిణీ, పింఛన్‌ను 4 వేలకు పెంచడం, ప్రస్తుతం ఆగస్టు నెలలో అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులను ఆదుకునే పథకం, ఆగస్టు 15వ తేదిన మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో కేవలం ఒక్కరికే అమలవుతున్న తల్లికి వందనం పథకాన్ని ఆ కుటుంబలో ఎంతమంది ఉన్నా ప్రతి బిడ్డకు అందజేస్తూ ఈ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. విద్యా వ్యవస్థలో నూతన సాంకేతికతకు అద్దం పట్టేలా మంత్రి నారా లోకేష్‌బాబు కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా నూతనంగా మంజూరైన వితంతు పింఛన్లను ఆమె స్వయంగా మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, కోవూరు సర్పంచ్ యాకసిరి విజయ, ఎంపీపీ టి. పార్వతి, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, తాడిపర్తి విజయకుమార్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, అశోక్‌కుమార్, మధుసూదన్‌రావు, నల్లపరెడ్డి సురేష్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, బెల్లంకొండ విజయకుమార్, టవికుమార్, కూటమి నేతలు టి. సుబ్బారావు, అల్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం..

**సమాజ సేవ చేయాలనుకునే వారికి పి4 ఓ సువర్ణ అవకాశం.**
**పేదరికం లేని సమాజం కోసం సంపన్నులు ముందుకు రావాలి.**
**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



**కోవూరు, ఆగష్టు 1, ప్రభాతవార్త :** స్వయం ఉపాధి కల్పన ద్వారా సమాజంలో పేదరికం నిర్మూలించవచ్చున్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని ఆమె నివాసంలో పేదరిక నిర్మూలన ఉద్దేశంగా రూపొందించిన పి4 పురోగతిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ నివేదిక ప్రకారం కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా 13 989 బంగారు కుటుంబాలను గుర్తించామన్నారు. సమాజంలోని వివిధ వర్గాలకు చెందిన 878 మంది సంపన్నులు, దాతృత్వ భావాలు కలిగిన రాజకీయ నాయకులు 3 వేల 169 కుటుంబాలను దత్తత తీసుకొని వారికి వృత్తిపర నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ముందుకు వచ్చారన్నారు. సచివాలయ సిబ్బంది, సమాజ సేవ చేయాలనుకునే పారిశ్రామికవేత్తలతో మార్గదర్శక కమిటీ ఏర్పాటు చేశామన్నారు. పేదరిక నిర్మూలనకు ఉద్దేశించిన పి4 కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఎంపీడీవోలు, మార్గదర్శకులు మరియు నియోజకవర్గ యాక్షన్ ప్లాంట్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల సంక్షేమమే సియం చంద్రబాబు నాయుడు లక్ష్యం



**కావలి రూరల్, ఆగష్టు 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రజలందరి సంక్షేమమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి కావలి పట్టణంలోని 18వ వార్డులో ఎన్టీఆర్ భరోసా ఫింఛన్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఫింఛన్ రూ. 3 వేలు వుండగా, చంద్రబాబు నాయుడు దానిని రూ. 4 వేలకు పెంచడం జరిగిందన్నారు. రాష్టంలోని ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. అర్హులుగా వుండి ఫింఛన్ రాని వారు సచివాలయాలలో ధరఖాస్తు చేసుకోవాలని ,త్వరలో వారికి కూడా ఫింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కావలి నియోజకవర్గంలో స్పౌజ్ ఫింఛన్లు 668 మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఈ సందర్బంగా ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లప్పుడూ చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈయన వెంట మున్సిపల్ కమీషనర్ శ్రావణ్ కుమార్, సోమశిల ప్రాజెక్ట్ మాజీ ఛైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు, 18వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ శేషం హరి, 19వ వార్డు ఇన్‌చార్జ్ ఏగూరి చంద్రశేఖర్, 22వ వార్డు ఇన్‌చార్జ్ కుందుర్తి కిరణ్ కుమార్, టిడిపి నాయకులు షేక్ హజరత్, ఏగూరి జగన్, సచివాలయం సిబ్బంది, తదితరులున్నారు.

## "నక్ష" సర్వే పై అవగాహన పెంచుకోండి : కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 1 ప్రభాతవార్త :** అధునాతన డ్రోన్ సాంకేతిక విధానం ద్వారా నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న నక్ష సర్వే ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన అధికారులు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు అందరూ విధిగా అవగాహన పెంచుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. భారత ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ, భూ వనరుల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నేషనల్ జియోస్పేషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హాబిటేషన్స్ (నక్ష) కార్యక్రమంపై కేంద్ర భూ వనరుల శాఖ కార్యదర్శి మనోజ్ జోషి ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. నెల్లూరు నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో జరిగిన వీడియో సమావేశంలో కమిషనర్, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా "నక్ష" కార్యక్రమం అమలుతీరు, దాని ప్రయోజనాలను నిర్వాహకులు ప్రదర్శించారు. సమావేశం అనంతరం కమిషనర్ వై.ఓ నందన్ మాట్లాడుతూ నక్ష సర్వే ద్వారా పట్టణ భూమి రికార్డులను పూర్తిగా డిజిటలైజ్ చేసి జిఐఎస్-మ్యాప్ చేస్తారని, నిర్మాణాత్మక, పారదర్శక డేటాను నిర్ధారిస్తారని తెలిపారు. విపత్తు నిర్వహణతో పాటు, పర్యావరణ ప్రణాళిక, స్మార్ట్ సిటీ అభివృద్ధి కోసం సర్వే ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. స్పష్టమైన, నవీనీకరించబడిన యాజమాన్య రికార్డుల ద్వారా భూ వివాదాలను తగ్గించడం, చట్టపరమైన ప్రక్రియలను వేగవంతం చేయడం, ఆస్తి హక్కులను మెరుగుపరచడం వంటి ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. కోర్టు కేసులు, చట్టపరమైన డాక్యుమెంటేషన్, చారిత్రక భూమి డేటా విశ్లేషణలో సర్వే వివరాలు సహాయపడతాయని, వేగవంతమైన, సమర్థవంతమైన పట్టణ ప్రణాళిక సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఖచ్చితమైన భూమి డేటాను అందించడంతోపాటు, మెరుగైన జోనింగ్ నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, నగర విస్తరణను కనీస జాప్యాలతో అనుమతిస్తుందని తెలిపారు. "నక్ష" సర్వే నిర్వహణ ద్వారా రవాణా ప్రణాళిక, గృహనిర్మాణ ప్రాజెక్టులు, స్థిరమైన పట్టణాభివృద్ధిలో సహాయపడుతుందని, సమర్థవంతమైన విపత్తు నిర్వహణ ప్రణాళికలో ఉపయుక్తంగా ఉంటుందని కమిషనర్ వెల్లడించారు. పట్టణ స్థానిక సంస్థల (యూఎల్‌బి)పన్ను ఆదాయసేకరణను మెరుగుపరుస్తుందని, పన్ను ఎగవేతను తగ్గిస్తుందని వివరించారు

## మాజీ ఎమ్మెల్యే ప్రసన్న పై కేసు నమోదు

**నెల్లూరు క్రైమ్, ఆగష్టు 1, ప్రభాతవార్త :** కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పై దర్గా మిట్ట పోలీసుల కేసు నమోదు చేశారు. గురువారం జరిగిన మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి కార్యక్రమంలో కొందరు వైసీపీ కార్యకర్తలు అత్యుత్సాహంతో జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు ప్రభుత్వ వైద్య కళాశాల గోడను పగలగొట్టి, కళాశాల ఆస్తులకు నష్టం కలిగించారంటూ ప్రిన్సిపాల్ ఫిర్యాదు మేరకు ప్రసన్నకుమార్ రెడ్డితో పాటు మరికొందరిపై దర్గామిట్ట పోలీసులు కేసు నమోదు చేశారు.

## రాగల శివకృష్ణ ఆధ్వర్యంలో కృష్ణపట్నం పంచాయతీలో పెన్షన్ల పంపిణీ



**ముత్తుకూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం పంచాయతీలో టిడిపి సీనియర్ నాయకులు రాగల శివకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం అర్హులైన వారికి పెన్షన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతోనే కొత్తగా ఏడు స్పౌజ్ పెన్షన్ పంపిణి చేయడం జరిగిందన్నారు. తాను శుక్రవారం సచివాలయం సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశామన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటి అమలు చేస్తూ ఉందన్నారు. మహిళలకు ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్న అమా యక గిరిజనులను దత్తత తీసుకోమని పలు కంపెనీలకు సిఫారసు చేయడం చాలా అభినంద నీయమ న్నారు. ఆయన సహకారంతోనే కృష్ణపట్నం గిరిజనులకు పక్కా గృహాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేరిస్తూ కూటమి ప్రభుత్వం పై ప్రజలకు విశ్వాసాన్ని కలిగిస్తున్నారన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నా రన్నారు. సర్వేపల్లి టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఆయన సతీమణి శృతి రెడ్డిలు ప్రతి గ్రామాల్లో పర్యటించి వారి సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే అధికారులతో మాట్లాడుతూ సోమిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం పెన్షన్ దారుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామన్నారు. డ్రైనేజ్ సమస్యను పరిష్కరించేందుకు నూతనంగా డ్రైనేజీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, తొండమనాటి ఏడుకొండలు, వాకాడ చెంగయ్య, పురిని మహేష్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన సాగాలి



**కోవూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విద్యావ్యవస్థలో వస్తున్న నూతన సాంకేతికతలను ఆకళింపు చేసుకుని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో కృత్యంతర బోధన సాగాలని డిప్యూటీ డీఈవో వెంకటేశ్వర నాయక్ అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల కార్యాలయంలో శుక్రవారం ఆయన ఉపాధ్యాయులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను మరింత వెలికి తీసేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యాబోధన ఒక ప్రణాళికాబద్ధంగా పారదర్శకంగా నిర్వహించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు.

**– మధ్యాహ్న భోజన పథక శాతాన్ని మరింత పెంచాలి**



ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యమైన సన్నబియ్యం ప్రభుత్వం అందిస్తుందని, దీంతో పాటు గతంలో మాదిరిగా కాకుండా మెనూను కూఆ విద్యార్థులకు ఉపయోగపడే రీతిలో మార్చడం జరిగిందని, దీనిపై తల్లిద ండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి బడికి వచ్చే ప్రతి విద్యార్థి పాఠశాలలోనే తినేలా తగు చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రదానో పాధ్యాయులు సోఫియా కిరణ్మయికి సూచించారు. అంతకుముందు అసెంబ్లీ సమావేశాల్లో విద్యార్థినులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఉన్నారు.

## టీడీపీ మహిళలపై వైసీపీ ఫిర్యాదు



**కోవూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** తాము ప్రశాంతంగా కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసుకుని ఉంటే దానిని బదనం చేసేందుకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనలతో కొంతమంది మహిళలకు డబ్బులిచ్చి తమ కార్యాలయంలోకి చొచ్చుకునే ప్రయత్నం చేసి తమ ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించారంటూ వైసీపీ నాయకులు శుక్రవారం కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా కోవూరు నియోజకవర్గంలో ఎటువంటి రాజకీయ ఘర్షణలు ఒకరి కార్యాలయం ముందు మరొకరు వచ్చి నినాదాలు చేయడం జరగలేదన్నారు. ప్రశాంతంగా ఉన్న కోవూరుకు ప్రస్తుతం రాజకీయ గ్రహణం పట్టిందన్నారు. తమ కార్యాలయం ముందుకు వచ్చి మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డిపై అవాకులు చవాకులు పేలడం ఏమిటని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. ఎన్ని చేసినా తాము ప్రశాంతంగా ఉన్నామని అనుకోవద్దని, తమ పెద్ద వాళ్లు తమకు ఎటువంటి అరాచక కార్యక్రమాలు చేయమని చెప్పలేదన్నారు. ఇప్పటికైనా టీడీపీ నాయకులు కుట్రలు కుతంత్రాలు చేపట్టడం మంచి పద్ధతి కాదని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ తీరు మార్చుకోకపోతే ప్రజలే మీకు బుద్ధి చెప్పే రోజు దగ్గరలో ఉందన్నారు. పోలీసుల సహాయంతో మీరు ఎన్ని ప్రయత్నాలు చేసినా జగన్‌మోహన్‌రెడ్డి చేసిన పర్యటన విజయవంతం అయిందని దీనిని టీడీపీ నాయకులు ఒకసారి మననం చేసుకోవాలన్నారు. ఇటువంటి నీచ రాజకీయాలకు పాల్పడవద్దని టీడీపీ నేతలకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, ఏపీఎల్‌డీఏ చైర్మన్ విజయకుమార్‌లు, మండల పార్టీ అధ్యక్షుడు అనూప్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మాజీ సర్పంచ్ ఉమా, కన్వీనర్లు నవీన్‌కుమార్‌రెడ్డి, సతీష్, తదితరులు ఉన్నారు.

## నేడు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల



**కోవూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** కోవూరులోని పీవీఆర్ కళ్యాణ మండపంలో శనివారం రైతులకు సంబంధించి అన్నదాత సుఖీభవ పథకం కింద నిధులు విడుదలకు కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా నిర్వహించే ఈ సమావేశానికి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం 2025 గానూ తొలి విడత నిధులకు సిద్ధం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల అధికారులు, రైతులు, కూటమి నేతలు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**నెల్లూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త-విద్య :** జగన్ పర్యటనలో పోలీసు హెడ్ కానిస్టేబుల్ మలకొండయ్యపై దాడిచేసిన వైకాపా నేతలు బొబ్బల శ్రీనివాసులు యాదవ్ , ఆయన అనుచరులపై తక్ష ణం కఠిన చర్యలు తీసుకోవాలని జనసే న పార్టీ రూరల్ నేత పావుజెన్ని చంద్ర శేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. వైకాపా నేతల దాడిలో గాయపడి హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటున్న పోలీసు అధికారి మాలకొండయ్యను శుక్రవారం జనసేన పార్టీ నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇద్దరు ముద్దాయిలను పరామర్శించేందుకు నెల్లూరు వచ్చిన మరో ముద్దాయి జగన్ అని, ఈ పర్యటనలో పోలీసులపై దాడికి పాల్పిన వ్యక్తికూడా అనేక కేసుల్లో ముద్దాయిలుగా ఉన్నారన్నారు. పర్యటనలో బాగంగా రక్షణ కల్పిస్తున్న పోలసు అధికారిపై బోబ్బల శ్రీనివాసులు యాదవ్, ఆయన అనుచరులు దాడికి పాల్పడటం హేయమైన చర్య అని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జగన్ అధికార దాహానికి ప్రజలు, అధికారులు బలి అవుతున్నారన్నారు. దీనిని తాము ఉపేక్షించబోమని, వెంటనే దాడికి పాల్పడిన వారికి కఠిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన కోర్ కమిటి సభ్యులు నూనెమల్లికార్జున యాదవ్, సుందరరామిరెడ్డి, కాకు మురళీరెడ్డి, జమీర్, కృష్ణారెడ్డి, షేక్.కరీమ్, వెంకట్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

## కార్డు దారులకు బియ్యం పంపిణీ చేయాలి : తహసిల్దార్



**కొడవలూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త :** ప్రభుత్వం నుండి వచ్చే రేషన్ బియ్యం సకాలంలో రేషన్ కార్డుదారులకు డీలర్లు పంపిణీ చేయాలని తహసిల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్ బియ్యం అర్హులకు డీలర్లు తప్పకుండా బియ్యం పంపిణీ చేయాలని సూచించినట్టు తెలిపారు. అదేవిధంగా 65 ఏళ్ల పైబడిన వారికి ఐదు రోజులు ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం ఒక నియమ నిబంధనలు ప్రకారంగా రేషన్ సరుకులు వేలిముద్ర వేయించుకున్న తదుపరి వెంటనే సరుకులు వెంటనే రేషన్ కార్డ్ దారుడకు అందజేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె తెలియజేశారు. కొంతమంది డీలర్లు వేలిముద్రంలో వేయించుకొని సరుకులు ఇవ్వలేదని ఆరోపణలు తమ దృష్టికి వచ్చాయని, పూర్తిస్థాయిలో పరిశీలన చేసి పై అధికారులకు తెలియపరచి అలాంటి వారిపై చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయడం జరుగుతుందని ఆమె తెలియజేశారు.

## తల్లి పాలలో సమతూక పోషకాలు



**జలదంకి, ఆగష్టు1 ప్రభాతవార్త:** తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం, బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన కొవ్వులు ,పిండిపదార్థాలు, ప్రొటీన్లు, విటమిన్లు వంటి పోషకాలన్ని తల్లి పాలలో సమతూకంగ వుంటాయని ఐసిడిఎస్ జలదంకి సెక్టార్ సూపర్ వైజర్ జి సుహాసిని అన్నారు. తల్లిపాల వారోత్సవాలు శుక్రవారం జలదంకి ఎస్‌సిహెచ్ అంగన్‌వాడి కేంద్రంలో ప్రారంభమయ్యాయిఈ సందర్భంగ సూపర్‌వైజర్ సుహాసిని తల్లులకు పలు సూచనలు విలువైన సలహాలతో అవగామన కల్పించారు. ఒకరకంగ తల్లిపాలు బిడ్డకు మొదటి టీకాగ చెప్పవచ్చన్నారు. బేబికి పాలు ఆరు నెలలు మాత్రమే ఇవ్వాలని ఏడవ నెల అనంతరం తల్లి పాలతోపాటు గుజ్జుగ తయారుచేసిన ఆహారపదార్థాలు పెట్టాల్సి వుందని తెలిపారు. రెండు సంవత్సరాలపాటు తల్లిపాలు కొనసాగించాలని చెప్పారు రెండేళ్ళు దాటిన తర్వాత తల్లిపాలలో పంచదార శాతం ఎక్కువగ వుంటుందని కావున పిల్లలు పాలను మానరని విశదీకరించారు. మొట్టమెదట వచ్చే తల్లిపాలలో కొలస్ట్రాల్ వుంటుంది కావున పిల్లల్లో వ్యాధినిరోదక శక్తి పెరుగుతుందని వివరించారు. కావున తల్లులందరు ఈవిషయాలన్ని అవగాహన కలిగి తగు విదంగ మసలుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో కేంద్ర నిర్వాహకురాలు ఎం విజయ. తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## అందరికి అండగ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



**జలదంకి, ఆగష్టు1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతి ఒక్కరు సుఖంగ జీవించాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి లక్ష్యమని ఆక్రమంలోనే భర్త చనిపోయిన కుటుంబాలలో భార్యలకు పెన్షన్ సౌకర్యం కల్పనకు చర్యలు తీసుకున్నారని జలదంకి మండల టిడిపి కన్వీనర్ పులిగుంట మధుమోహన్‌రెడ్డి పేర్కొన్నారు .శుక్రవారం ఆయన తన పార్టీ నేతల బృందంతో కలసి జలదంకి పంచాయతీలో నూతన పెన్షన్ పంపిణిని ఉత్సాహంగ చేపట్టారు. మహిళలకు కొండంత అండగ మన సిఎం వున్నారని ఈనెలలోనే ఇచ్చిన హామీలలో ఒకటైన ఉచిత బస్ ప్రయాణానికి శ్రీకారంచుట్టబోతున్నారని అన్నారు. రాష్ట్రం సుభిక్షంగ వుండాలని అహర్నిశలు కష్టపడుతు చంద్రబాబునాయుడు ముందుకుపోతున్నారని అదేక్రమంలో హామీలైన సూపర్‌సిక్స్ పదకాలు అమలు విజయవంతంగ నెరవేరుస్తున్నాడని వివరించారు. ఈసందర్బంగ అబ్దిదారులైన పెన్షనర్లు చంద్రబాబునాయుడు పాలన భేషుగ్గావుందని ఆయన పదికాలాలపాటు పాలనలో కొనసాగాలని తమ మనోగతాన్ని వెల్లడించడం ఈ సందర్బంగ కనిపించింది. ఉదయం ఆరు గంటలనుంచి పెన్షన్ పంపిణీని సిబ్బంది చేపట్టి అందరి ముఖాలలో సంతోషచాయలను నింపారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు మాదిరెడ్డి సుబ్బారెడ్డి, వింతా సుబ్బారెడ్డి, ఒంగోలు మదన్, మారుబోయిన నారాయణ, ఏగూరి రఘు, ఒంగోలు మాల్యాద్రి, భీమవరపు తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ వద్దంటు ఆందోళన



**వరికుంటపాడు, ఆగష్టు1, ప్రభాతవార్త:** తమ గ్రామంలో మైనింగ్ అనుమతులు వెంటనే రద్దుచేయాలి అంటు జాతీయరహదారిపై ఆందోళన చేపట్టిన ఘటన వరికుంటపాడు బస్టాండ్ కూడలిలో శుక్రవారం వరికుంటపాడు గ్రామ ప్రజలు చేపట్టారు. ఆందోళన కారులు తెలిపిన వివరాల మేరకు వరికుంటపాడు పంచాయతి పరిదిలోని భాస్కరాపురం, వరికుంటపాడు రెవెన్యూ పరిధిలో 233మరయు 1 సర్వేనంబర్‌లో ఉన్న కొండలో మైనింగ్ త్రవ్వకాలకోసం ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని దాని వలన తమ జీవన మనుగడకు ఇబ్బందులు తలెత్తుతాయని అలాగే కొండని ఆనుకొని వున్న జంగంరెడ్డిపల్లి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని కావున వెంటనే మైనింగ్ అనుమతులు రద్దుచేయాలని డిమాండ్‌చేశారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** కోవూరులోని పాటూరు రోడ్డులో వెలసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలో శ్రావణమాస శుక్రవారం పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రదాన అర్చకులు మనోహర్ స్వామి ఆధ్వర్యంలో ప్రాతః కాలమునే అమ్మవారికి అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పల్లకి సేవ కార్యక్రమాలను మహిళా భక్తులచే కన్నులపండువగా అత్యంత వైభవంగా చేపట్టారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఆలూరు శ్రీనివాసులురెడ్డి, ఆలూరు అనిల్‌కుమార్‌రెడ్డి, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణ

**– బీరు బాటిల్స్‌తో దాడి.. రక్త గాయాలు**




**వింజమూరు, ఆగష్టు 1, ప్రభాతవార్త :** వింజమూరు మండలం చాకలి కొండ గ్రామంలో ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణ జరిగి మాట మాట పెరిగి బీరు బాటిల్తో దాడి చేసుకోవడంతో ఇద్దరికి రక్త గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకుని వచ్చి చికిత్స చేయించారు. సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు వైద్యశాలకు చేరుకుని దాడి జరిగిన సమాచారాన్ని సేకరించారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు చాకలికొండ గ్రామానికి చెందిన సీహెచ్ మాధవ శుక్రవారం మధ్యాహ్నం గ్రామానికి సమీపంలో గ్రౌండ్ వద్దకు వెళ్లడంతో అక్కడ బత్తిని వారిపల్లికి చెందిన కాకర్ల మురళి మద్యం సేవిస్తున్నారు. మాధవ్ కూడా మద్యం సేవించి ఉండటంతో గతంలో వీరిద్దరి మధ్య జరిగిన వాగ్వివాదం గుర్తు తెచ్చుకుని మాట మాట పెరిగి ఒకరిపై ఒకరు బీరు బాటిల్‌తో దాడి చేసుకున్నట్లు సమాచారం. దాడిలో గాయపడిన వారికి ప్రభుత్వ వైద్యులు చికిత్సను అందించారు. ఈ విషయంపై వింజమూరు ఎస్సై వీర ప్రతాప్ రెడ్డి దాడి జరిగిన సంఘటన విషయంపై సమగ్ర విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

## ముర్రు పాలల్లో బలవర్ధకమైన పౌష్టికాహారం



**కోవూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు తాగించడం వలన అందులో ఉన్న బలవర్ధకమైన పోషకాహారాల వలన బిడ్డల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. కోవూరు మండలంలోని ఇనమడుగు సెక్టార్ పరిధిలోని అట్ల కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గర్భవతులకు, బాలింతలకు తల్లిపాలపై వారిలో అవగాహన పెంచేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొంతమంది తల్లుల్లో బిడ్డకు పాలివ్వడం వలన తమ అందం తగ్గిపోతుందనే అపోహ ఉందని, అది సరికాదన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల్లో అందజేసే పలు పౌష్టికాహారాలు , తక్కువ ఖర్చుతో లభించే పౌష్టికాహారాలపై వారిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ , ఆశా కార్యకర్తలు , ఆరోగ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్యం పరిశీలించిన జడ్‌పిసిఇఒ



**సీతారామపురం ఆగష్టు 1 ప్రభాతవార్త :** గ్రామాలలో పారిశుద్ధ్యం మెరుగునకు పంచాయితీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలని జడ్‌పిసిఇఒ మోహన్‌రావు అన్నారు. ఆయన శుక్రవారం మండలంలోని గుండుపల్లి ఎస్‌సి కాలనీలో ఆకస్మికంగా పర్యటించారు. గ్రామంలో చెత్త సేకరణమౌళిక సదుపాయాల కల్పన మరియు నీటి సరఫరా వంటి వాటిపై ఆరా తీశారు. గ్రామాలలో త్రాగునీరు పారిశుద్ధ్యంవీధిలైట్లు వంటి వాటిపై పంచాయితీ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం ఐవీఆర్ కాల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఆయనతోపాటు ఎంపిడిఒ సాయి ప్రసాద్, విఐపిఆర్‌డి రామనాథ్‌రెడ్డి, ఎంపిడిఒ కార్యలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జాబ్‌మేళాకు విశేష స్పందన



**ఆత్మకూరు, ఆగస్ట్ 1, ప్రభాతవార్త :** ఆత్మకూరు ఆంధ్రా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైన మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు సుమారు 90 కిపైగా రాష్ట్ర స్థాయి కంపెనీలు పాల్గొన్నాయి. తొలి రోజే 579మంది కి స్పాట్లో అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేశారు. ఈ జాబ్‌మేళాను పూర్తిస్థాయిలో విజయవంతం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్‌రెడ్డి ప్రత్యేకంగా కృషి చేశారు. ప్రముఖ కంపెనీలను తీసుకురావడంతో కోఆర్డినేటర్లు కన్నన్, శ్రీనివాసన్‌లు అవిశ్రాంతంగా శ్రమించారు. సుమారు 15రోజుల ముందు నుంచే మెగా జాబ్‌మేళాపై మంత్రి ఆనం ప్రత్యేక దృష్టిసారించి విస్తృతంగా ప్రచారం చేయించారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాల మేరకు అధికారులు పూర్తిసహాయ సహకారాలు అందించారు. గ్రామాల్లో నిరుద్యోగ యువతకు తెలిసేలా కార్యకర్తల ద్వారా ప్రతి ఇంటికి వెళ్ళి జాబ్‌మేళా గురించి వివరించారు. దీంతో పెద్ద ఎత్తున జాబ్‌మేళాకు యువత తరలివచ్చారు. యువత జాబ్‌మేళాకు రావడానికి ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేశారు. మంచినీరు, భోజన సదుపాయం కల్పించారు. వచ్చిన ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకొని ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. విద్యార్హతల ఆధారంగా కంపెనీలను ఎంపిక చేసుకోగా ఆయా కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహజంచారు. ఇప్పటి వరకు సుమారు 3వేలకఉ పైగా నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. శనివారం కూడా ఈజాబ్‌మేళాను నిర్వహిస్తారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు స్పాట్‌లో నియామక పత్రాలు అందిస్తున్నారు. దీంతో నిరుద్యోగ యువత తమ ఆనందాన్ని పంచుకుంటూ మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## తల్లిపాలు బిడ్డ హక్కు, ఆరోగ్య భవితకు పునాది




**ఆత్మకూరు, ఆగస్ట్1, ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణంలోని సుందర్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్త పి.రాధ ఆధ్వర్యంలో సూపర్‌వైజర్ జి.కస్తూరి పర్యవేక్షణలో శుక్రవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల విశిష్టత గురించి అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి పి.సునీలత , డాక్టర్ అస్మలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన 1గంటలోపు తల్లిపాలు ఇవ్వాలని, ఆ పాలు బిడ్డకు వ్యాధినిరోధక టీకాల పనిచేస్తుందన్నారు. తల్లిపాలు బిడ్డ హక్కు అని బిడ్డ ఆరోగ్య భవితకు పునాది అని వారు పేర్కొన్నారు. తల్లిపాలకు మద్ధతునిచ్చే స్థిరమైన వ్యవస్థలను ఏర్పాటు చేసి తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహానికి ప్రాధాన్యతనివ్వాలన్నారు. తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వలన బిడ్డకే కాకుండా తల్లి ఆరోగ్యానికి కూడా ఉపయోగపడుతుందన్నారు. అంతేగాక తల్లీ-బిడ్డకు మధ్య అనుబంధాన్ని పెంచుతుందన్నారు. కావున ప్రతి తల్లి తన పుట్టిన బిడ్డకు గంటలోపు పాలు ఇచ్చి ఆరోగ్యవంతమైన బిడ్డను ప్రపంచానికి అందించాలన్నారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఎస్.సుధాకర్, పార్వతమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు సునీత, సుధారాణి, భవాని, సుప్రజ, రమణమ్మ, పద్మ, దొరసానమ్మ , ఆశవర్కర్లు పద్మజ, వరలక్ష్మి , హెల్పర్లు, గర్భవతులు, బాలింతలు, కిశోరబాలికలు, చిన్నారుల తల్లులు, మహిళలు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్ పర్యటన విజయవంతం

**– ఉప్పొంగిన ప్రజాభిమానం**



**కోవూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** నెల్లూరులో గురువారం జరిగిన మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా వేలాదిగా నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేశారని, ఇందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, ఏపీఎల్‌డీఏ చైర్మన్ విజయకుమార్‌లు అన్నారు. కోవూరులోని వైసీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విఫలం చేసేందుకు పోలీసులు ఎన్ని ప్రయత్నాలు చేపట్టినా ఆయనను చూసేందుకు స్వచ్ఛందంగా తరలివచ్చారన్నారు. ఈ సంవత్సర కాలంలో ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలకు పూర్తిగా అర్థమయిందన్నారు. 2029 ఎన్నికల్లో తప్పనిసరిగా జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరులో జరిగిన జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనలో మాజీ మంత్రి ప్రసన్న కుమార్‌రెడ్డిపై కూడా పోలీసులు లాఠా చార్జ్ చేశారని, ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా గాయపడ్డారన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు అనూప్‌రెడ్డి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను పూర్తిస్థాయిలో విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. పోలీసుల లాఠా చార్జ్‌లో గాయపడిన వారిని మరో రెండు రోజుల్లో ప్రసన్నకుమార్‌రెడ్డి స్వయంగా వచ్చి వారిని పరామర్శిస్తారన్నారు. ఈ కూటమి ప్రభుత్వం పోలీసులచే ఎన్ని ఆంక్షలు విధించినా వేలాదిగా స్వచ్ఛందంగా నాయకులు, కార్యకర్తలు హాజరై విజమయవంతం చేశారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జిల్లా యాక్టివ్ కార్యదర్శి నలుబోలు సుబ్బారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మాజీ సర్పంచ్ ఉమా, కన్వీనర్లు నవీన్‌కుమార్‌రెడ్డి, చెర్లో సతీష్‌రెడ్డి ఉదయభాస్కర్, విజయసేనారెడ్డి, హరిరెడ్డి, రఫీ, జుబేర్ బాషా, తదితరులు ఉన్నారు.

## చిన్నారులతో ముచ్చటించిన ఎమ్మెల్యే



**కోవూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** మధ్యాహ్న భోజన పథకం ఎలా ఉంది.. తల్లికి వందనం అందరికీ పడిందా.. స్కూల్ బ్యాగ్స్, యూనిఫాంలు బాగున్నాయా.. స్కూల్‌లో ఉపాధ్యాయుల బోధన ఎలా ఉందంటూ కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కోవూరు మండలం చెర్లో గాంధీ సంఘంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యావ్యవస్థలో నూతన మార్పులకు మంత్రి లోకేష్‌బాబు శ్రీకారం చుట్టారన్నారు.

**– గ్రామాల్లో సమస్యలపై నాయకులు దృష్టి సారించాలి**

నియోజకవర్గంలోని అన్ని ఎస్టీ ఎస్సీ గిరిజన కాలనీల్లో ఉన్న సమస్యలపై ఆయా ప్రాంతాల నాయకులు ప్రత్యేక దృష్టి సారించి వాటిని పరిష్కరించేలా తగు చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకులకు సూచించారు. సమస్యలు పరిష్కారం కాకపోతే తన దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించేలా తనవంతు చర్యలు తీసుకుంటానన్నారు. కోవూరు మండలంలో పలు కాలనీల్లో ఇంకా ప్రభుత్వ స్థలాలు ఖాళీగా ఉన్నాయని అటువంటి వాటిని అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ నిరుపేదలకు అందించేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు.

## ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణి చేసిన సర్పంచ్ ఆనం



**సంగం ఆగష్టు 1 ప్రభాతవార్త :** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామ పంచాయితీ ఆద్వర్యంలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి పంపిణి చేశారు. అలాగే కొత్తగా మంజూరు అయిన వితంతు, మహిళా పెన్షన్ పంపిణి చేసిన అనంతరంఆయన మాట్లాడుతు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఈ పెన్షన్ల కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంగారెడ్డిపాళెం తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ నవీన్‌కుమార్, పంచాయితీ కార్యదర్శి ఉదయ్‌కుమార్, సర్వేయర్ నరేష్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వితంతువులకు ఊరట




**వింజమూరు, ఆగష్టు 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లతో పాటు ప్రస్తుత నెలలో స్పౌజ్ పింఛన్లను మంజూరు కావడంతో వారిలో ఆనందాలు వారిలో ఆనందాలు వెల్లి విరుస్తున్నా యని తెలుగుదేశం కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు. శుక్రవా రం పంచాయతీ పరిధిలోని బొమ్మరాజు చెరువు గ్రామంలో చల్లా ఆధ్వర్యంలో పింఛన్లను సచివా లయ వెటర్నరీ అసిస్టెంట్ పీవీ శేఖర్ ద్వారా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చల్లా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 2019 నుంచి పెండింగ్లో ఉన్న పంపిణీ చేయడం ఆనందదాయకమన్నారు. ప్రతి ఒక్కరికి నాలుగు వేల రూపాయలు చొప్పున పంపిణీ అందుతుందని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పేద కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. అలాగే ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సామాజిక పింఛన్లను పండుగ వాతావరణం లో పింఛన్ దారులకు అందజేయాలని సూచించారని తెలిపారు. అలాగే మండలంలో అన్ని సచివాలయాల పరిధిలో తెలుగుదేశం పార్టీ నేతలు బూతు కన్వీనర్లు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది కలిసి పింఛన్లను పంపిణీ చేశారు. పింఛన్ పంపిణీ కార్యక్రమంలో గూడా నర్స ఆరెడ్డి, కోడూరు నాగిరెడ్డి, గంగపట్ల వెంగయ్య, గురజాల వాసు నాయుడు, మందాల శ్రీనివాసులు నాయుడు, సుదర్శన్‌రెడ్డి ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బెంచీలు వితరణ

**బిట్రగుంట ఆగస్టు 1 ప్రభాతవార్త:** బోగోలు మండలం కోవూరుపల్లి గ్రామ టీడీపీ నేత ఇందూ పూరు రామమోహన్ రెడ్డి తన తల్లిదం డ్రులు, సోదరుడు మాజీ టీడీపీ మండల కన్వీనర్ స్వర్గీ య ఇందూపూరు ధనుంజయరెడ్డి జ్ఞాపకార్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మసీద్ నందు రెండేసి చొప్పున 4 సిమెంట్ బల్లలు వితరణ గా అంది ంచారు. గతంలో తిప్ప బస్టాండ్ సెంటర్ నందు, పంచాయతీ ఆఫీస్ నందు కూడా బెంచీలు వితరణ గా అందచేశారు. దీంతో దాతను పలువురు అభినందించారు.



## నరుకూరులో స్పౌజ్ పింఛన్లు పంపిణీ చేసిన నేతలు

**తోటపల్లిగూడూరు, ఆగష్టు 1, ప్రభాతవార్త :** మండలంలోని నరుకూరులో శుక్రవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నరుకూరు గ్రామ పంచాయతీలో కొత్తగా మంజూరైన స్పౌజ్ పింఛన్లు స్థానిక నేత లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్ప ంచ్ అన్నం శ్రీనివాసులు, ఎంపీటీసీ కొణతం రఘు బాబు, సెక్రటరీ ప్రవల్లిక, మాజీ ఎంపీటీసీ పాకం వెంకయ్య, యూనిట్ ఇన్‌ఛార్జీ అరికాటి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు నక్క సూరిబాబు, నావూరు రాధయ్య, సాడేపల్లి రవణయ్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## మండలంలో కొత్తగా 98 స్పౌజ్ ఫించన్‌లు

**రాపూరు, ఆగష్టు1ప్రభాతవార్త :** రాపూరు మండలానికి సంబందించి భర్త చనిపోయిన వారి భార్యకు ఇచ్చే ఫించన్‌లు కొత్తగా 98 మంజూరైనట్లు రాపూరు యంపీడీఓ మారెళ్ళ భవాని తెలిపారు. శుక్రవారం ఆమె రాపూరు మండలంలో జరుగుతున్న ఫించన్‌ల పంపిణీనీ పలు గ్రామాలలో అకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆగష్టు నెల నుండి కొత్తగా భర్త చనిపోయిన వారి భార్యలకు 98 ఫించన్‌లు మంజూరు కావడం జరిగిందన్నారు. వీరితో కలిపి మండలంలో మొత్తం 6,460 మందికి లబ్ధీదారులకు సంబందించి రూ. 2 కోట్ల 75 లక్షల 76 వేల రూపాయిలను మండలంలోని 21 పంచాయితీలలో సచివాలయం సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, పోదుపు విఓఎల ద్వారా ఫించన్ పంపిణీ చేసినట్లు తెలిపారు. మండలంలో జరుగుతున్న ఫించన్‌ల పంపిణీని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉదయం నుండే ప్రారంబించడం జరిగిందన్నారు. ఈ ఫించన్‌ల పంపిణీ ప్రక్రియను వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ నాయకుల ద్వారా పర్యవేక్షించడం జరిగిందన్నారు.



## ఘనంగా జరిగిన వర్ల రామయ్య జన్మదిన వేడుకలు

**నెల్లూరు, ఆగష్టు 1, ప్రభాతవార్త – వైద్యం :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర టీడీపీ కార్యదర్శి జెన్ని రమణయ్య ఆధ్వర్యంలో జాతీయ టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య జన్మదిన వేడుకలను నెల్లూరు మాగుంట లేఅవుట్ లోని బీద కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనమండలి సభ్యులు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా బీద మాట్లాడుతూ దళితుల, బలహీన వర్గాల హక్కు కోసం, వారి సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పని చేసిన నాయకుడు వర్ల రామయ్య. ఇచ్చిన బా ధ్యత ఏదైనా నూటికి నూరుపాళ్ళు విజయవంతం చేసేందుకు శక్తి వంచన లేకుండా శ్రమించే వ్యక్తిత్వం వర్ల రామయ్య సొంతం. దళిత, బలహీన వర్గాల్లో టీడీపీ ఆశయాలు, ఆలోచనల పట్ల చైతన్యం నింపి తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న గొప్ప నాయకుడు వర్ల రామయ్య. వర్ల రామయ్యకు నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ తరుపున శుభాకాంక్షలు తెలుపుతున్నాము. తెలుగుదేశం పార్టీలో ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో జలదంకి సుధాకర్, కనపర్తి గంగాధర్, బుర్ల వెంకటేశ్వర్లు గౌడ్, డాక్టర్ ఊరందురు సురేంద్రబాబు, శైలేంద్ర బాబు, అ(ముల్లా, రసూల్, ఆరవ కిషోర్, వర్ల రామయ్య అభిమానులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యం బంగారు కుటుంబంగా తీర్చిదిద్దుటకు మార్గదర్శకం కావాలి



**నెల్లూరు, ఆగష్టు 1, ప్రభాతవార్త –వైద్యం :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వారి చాంబర్ నందు డీఎంహెచ్ఓ డాక్టర్ వి.సుజాత జిల్లాలోని కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యం వారికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పీ4 కార్యక్రమంలో భాగంగా బీపీఎల్ ఫ్యామిలీ ని దత్తత తీసుకొని బంగారు కుటుంబంగా తీర్చిదిద్దుటకు మార్గదర్శకం కావాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డీఎం హెచ్ఓ డాక్టర్ వి.సుజాత మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యం వారు వారి ఆసుపత్రిలో పని చేస్తున్న వైద్యులు, ఇతర సిబ్బంది స్వచ్ఛందంగా వారికి నచ్చిన చివాలయ పరిధిలోని నచ్చిన కుటుంబాన్ని ఆసక్తి కలిగిన అంశంలో బంగారు కుటుంబం కు మార్గదర్శకులుగా సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎన్నిక చేసుకుని నమోదు చేసుకొనుటకు అవగాహన కల్పించి, కృషి చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇది పూర్తిగా స్వచ్ఛంద కార్యక్రమం, ఎటువంటి బలంతం లేదు. మార్గదర్శకులు వారికి వీలు ఉన్న సమయంలో ఎన్నిక చేసుకొన్న బంగారు కుటుంబాన్ని సందర్శించి వారికి చేయూతనివ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన పీ 4 కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా విజయవంతం చేయాల్సిందిగా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాల్సిందిగా పిలుపునిచ్చారు. తదుపరి సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌లో బంగారు కటుంబంను ఎన్నిక చేసుకొని మార్గదర్శకులుగా నమోదు చేసుకొను కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ఇచ్చారు. నారాయణ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో పని చేస్తున్న పరిపాలన అధికారి సుధీర్ ముందుకు వచ్చి సమావేశంలోనే ఆన్‌లైన్ విధానంలో బంగారు కుటుంబానికి మార్గదర్శకులు గా నమోదు అయినారు. వారికి డీఎం హెచ్ఓ డాక్టర్ వి.సుజాత బంగారు కుటుంబం ప్రమాణ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌ఏటీఓ డాక్టర్ షేక్ ఖాదర్ వలి, ఎన్టీఆర్ వైద్య సేవ డీసీ డాక్టర్ సుధీర్ కుమార్, డీఎన్ఎంఓ డాక్టర్ బి.సురేంద్ర, డెమో కే.కనకరత్నం, ఎపిడెమియోలజిస్ట్ డాక్టర్ భాస్కర్, జిల్లాలోని కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యం/ ప్రతినిధులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో మధ్యాహ్న భోజనానికి బిజెపి చేయూత




**రాపూరు, ఆగష్టు1ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులో వున్న టువంటి ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో దాతల సహాయంతో విద్యా ర్థులకు నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనంకు రాపూరు మండల భారతీ య జనతా పార్టీ ఆధ్వర్యంలో బియ్య ం బస్తాలు అందజేశారు. శుక్రవారం కళాశాలలో ప్రిన్స్‌పాల్ డాక్టర్ హనుమంత రావును కలసిన ప్రభుత్వ కళాశాలకు ఎక్కువ మంది పేద విద్యార్థులే వస్తుంటారని ఈ కళాశాల రాపూరుకు కాస్త దూరంగా వుండటంతో మధ్యాహ్నం భోజనానికి వెళ్లేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రిన్స్‌పాల్ ఇతర అధ్యాపకులు దాతల సహాయంతో వారికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఇందుకు తమ వంతుగా ఒక చిన్న చేయుత అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులు తాము వారిక అండగా వుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఆధ్యక్షుడు దూదల పెంచలయ్య, మహిళా నాయకురాలు ఏడూరు కృపావతి, మండల ప్రధాన కార్యదర్శి తిక్కమనేని వెంకటరత్నం, జిల్లా ఓబిసి వైస్ ప్రసిడెంట్ సామర్ల జయసింహ, ఎలికంటి ప్రదీప్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి ఆదిరెడ్డి, కరిసెం సుబ్రహ్మణ్యం, నరికే శివ తదితరులున్నారు.

## డిగ్రీ కళాశాలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంబించిన పాపకన్ను మధుసూధన్ రెడ్డి

### ..విద్యార్థుల మద్యాహ్న భోజనానికి నెలకు రూ.20వేలు



**రాపూరు, ఆగష్టు1ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరుకు సమీపంలోని మద్దెల మడుగు వద్ద వున్న ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో శుక్రవారం కంప్యూటర్ ల్యాబ్‌ను జిల్లా వైఎస్సార్‌సిపి ప్రధాన కార్యదర్శి, రాపూరు మాజీ ఏయంసీ ఛైర్మన్ పాపక న్ను మధుసూధన్ రెడ్డి ప్రారంబి ంచారు. ఈ కళాశాలలో కంప్యూటర్‌లు లేక విద్యా ర్థులు ఇబ్బందులు పడుతుండటంతో వారి ఇబ్బందులు గుర్తించిన పాపకన్ను మధుసూధన్ రెడ్డి కళాశాలకు తన సొంత నిధులతో 10 కంప్యూటర్‌లను అందజేశారు. దీంతో పాటు కళాశాల గ్రామానికి దూరంగా వుండటంతో విద్యార్థులు మధ్యాహ్న భోజనానికి ఇబ్బందులు పడుతుండటం గుర్తించిన పాపకన్ను గత విద్యాసంవత్సరం నుండి వారికి భోజనం ఏర్పాటుకు నెలకు రూ. 20 వేల సొంత నిధులు అందిస్తూ వున్నారు. ఈ విద్యాసంవత్సరం కూడా విద్యార్థుల మద్యాహ్న భోజనానికి నెలకు రూ. 20 వేల వంతున అందిస్తానని మధు సూధన్ రెడ్డి ఈ సందర్బంగా తెలిపారు. కంప్యూటర్ ల్యాబ్‌కు అవసరమైన ఏసిని సైతం ఏర్పాటు చెయిస్తానని మధుసూధన్ రెడ్డి విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్స్‌పాల్ డాక్టర్ హనుమంతయ్య మాట్లాడుతూ సొంత మండలంలోని విద్యార్థులకు విద్యా సౌకర్యాలను కల్పించేదుకు ముందుకు వచ్చి కళాశాలకు 10 కంప్యూటర్‌లతో పాటు, వారి మద్యాహ్నా భోజనానికి రూ 20 వేలు వంతున ప్రతి నెల అందిస్తున్న మధుసూధన్ రెడ్డి సేవలను కోనియాడారు. అనంతరం మధుసూధన్ రెడ్డి విద్యార్థులకు మద్యాహ్న భోజనం వడ్డించి వారితో కలసి భోజనం చేశారు. ఈ సందర్బంగా పాపకన్ను మధుసూధన్ రెడ్డిని కళాశాల సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. మధుసూధన్ రెడ్డి వెంట జిల్లా వైఎస్‌ఆర్‌సిపి కార్యనిర్వాహక కార్యదర్శి దందోలు నారాయణ రెడ్డి, తిరుపతి జిల్లా వైఎస్ఆర్‌సిపి మైనారిటీ కార్యదర్శి మరియు వెంకటగిరి నియోజకవర్గం డాక్టర్ సెల్ ఆధ్యక్షుడు డాక్టర్ షేక్ ఖాదర్ భాషా, నాయకులు పుట్టంరెడ్డి క్రిష్ణా రెడ్డి, ఏటూరు విజయ శేఖర్ రెడ్డి, మాదమాల పిచ్చిరెడ్డి, కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్ హరనాథ్, ఆధ్యాపకులు, మోహన్ రావు, శ్రీలక్ష్మీ, నాగరాజు, కిశోర్, ఆధ్యాపకేతర సిబ్బంది, హార్ష, కళాశాల విద్యార్థులు పలువురు వైసిపి నాయకులు తదితరులన్నారు.

## తల్లి పాల ద్వారా బిడ్డకు రోగ నిరోధక శక్తి

**వీరాయపాళెం(రాపూరు), ఆగష్టు1ప్రభాతవార్త :** తల్లిపాల ద్వారా బిడ్డలకు రోగ నిరోధక శక్తి లభిస్తుందని రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికా రిణి సునంధ తెలిపారు. శుక్రవారం మండల ంలోని వీరాయపాళెం, కండలేరు డ్యామ్ అంగన్ వాడీ కేంద్రాలలో నిర్వహించిన తల్లిపాల వారో త్సవాలలో పాల్గోన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలను ఇవ్వాలని కోరారు. తద్వారా బిడ్డకు రోగ నిరోధక శక్తి పేరుగుతుందని తెలిపారు. బలవర్ధకమైన ఆహారం తీసుకోవడం ద్వారా బాలింతలకు బిడ్డకు సరిపడేంతా పాలు వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేపినాపి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ప్రమీలా రాజకుమారి, వెపినాపి సెక్టార్ సూపర్ వైజర్ సౌజన్య, పలువురు అంగన్ వాడీ కార్యకర్తలు, గర్బవతులు, బాలింతలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు వున్నారు.



## కావలిలో స్పౌజ్ ఫించన్‌లు పంపిణీ చేసిన టిడిపి నేతలు

**కావలిరూరల్, ఆగష్టు1ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పౌజ్ ఫించన్‌లను శుక్రవారం కావలిలో శాసనసభ్యుడు దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి ఆదేశాను సారం టిడిపి నేతలు పంపిణీ చేశారు. పట్టణంలోని 13వ వార్డులో కొత్తగా వచ్చిన స్పౌజ్ ఫించన్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డులో పార్టీ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పోతుగంటి శ్రీకాంత్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది తదితరులున్నారు.



## కావలి 19వ వార్డులో ఫించన్‌లు పంపిణీ చేసిన టిడిపి నేతలు

**కావలిరూరల్, ఆగష్టు1ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పౌజ్ ఫించన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి ఆదేశానుసారం 19వ వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. 19వ వార్డు ఇన్‌చార్జ్ ఏగూరి చంద్రశేఖర్, ఏగూరు జగన్, మరియు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకుల పాల్గోని కొత్తగా ఫించన్లు వచ్చిన వారికి పింఛన్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, టిడిపి నేతలు వున్నారు.



## మోర్ల వారి పాళెం నందు స్పౌజ్ ఫించన్‌ల పంపిణీ

**కావలిరూరల్, ఆగష్టు1ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలంలోని మోర్ల వారి పాళెంలో శుక్రవారం ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకుడు మోర్ల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో స్పౌజ్ ఫించన్‌ల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్బంగా సురేష్ గౌడ్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విదంగా ఫించన్‌ను రూ. 4 వేలు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. ఇంకా ఎవరికైనా ఫించన్‌లు రాకుంటే సచివాలయంకు వెళ్లి ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వాయిల మస్తాన్, కనకయ్య, జంపాని వెంకయ్య, చెనికుల వెంకటేశ్వర్లు, చేజర్ల వెంకటసుబ్బయ్య, మోర్ల కోండయ్య, జంపాణీ పరమేశ్వర రావు, గుడిపల్లి శ్రీనయ్య, వల్లేటి గోవిందు, జంపాణీ వినోద్, పలువురు టిడిపి నేతలు వున్నారు.



## నూతన ఎన్‌టిఆర్ బరోస పెన్షన్లు పంపిణి

**వరికుంటపాడు, ఆగష్టు1, ప్రభాతవార్తః** నూతనంగ మంజూరైన ఎన్‌టిఆర్ బరోస పంపిణి కార్యక్రమం మండల ంలోని తెలుగుదేశంపార్టి నాయకుల ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. వరికుంటపాడువం చాయతిలోని కనియంపాడు గ్రామంలో టిడిపి మండల ప్రధానకార్యదర్శి పోలు బోయిన శ్రీకాంత్‌యాదవ్ ఎంపిడిఓ గోపి శ్రీనివాసులు లబ్దిదారులకు పెన్షన్‌లను పంపిణి చేశారు. ఈ సందర్బంగ శ్రీకాంత్‌యాదవ్ మాట్లాడు తు ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ ఆద్వర్యంలో నూతన పెన్షన్‌లను అందజేశామని వారికి ప్రభుత్వం అండగ నిలిచిందన్నారు. గణేశ్వరాపురం సచివాలయం పరిదిలో తెలుగుదేశంపార్టి యువ జన నాయకుడు పేరం సుదాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందితో కలసి నూతన పెన్షన్‌లు పంపిణి చేశారు. రామాపురం గ్రామంలో జట్‌పిటిసి సభ్యులు రావెళ్ళ నాగేంద్ర క్లస్టర్ ఇన్‌చర్జ్ పోకా మహేష్ నక్కలగండి డ్యామ్ చైర్మన్ మదులు నూతన పెన్షన్‌లు పంపిణి చేశారు. పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో టిడిపి నేతలు నాదేండ్ల రాజేంద్ర ఆధ్వర్యంలో నూతన పెన్షన్‌లు పంపిణి చేశారు. వరికుంటపాడు గ్రామంలో టిడిపి నాయకులు పొద మాధవరావు నూతన పెన్షన్‌లు పంపిణిచేశారు. ఆయా కార్యక్రమాలలో టిడిపి నాయకులు, అదికారులు తదితరులు పాల్గొన్నారు.



## పేదల సేవలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**దగదర్తి, ఆగష్టు 1, ప్రభాతవార్త :** దగదర్తి గ్రామం గిరిజన కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం పింఛన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు టీడీపీ నాయకులు, ప్రజలు, కావ్య అభిమానులు బ్రహ్మంరథం పట్టి ఘన స్వాగతం పలికారు. అధికారులు, నాయకులతో కలిసి లబ్దిదారులకు ఇంటి వద్దకే వెళ్లి నూతన పింఛన్లు పంపిణీ చేసిన కావ్య కృష్ణారెడ్డి. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి నియోజకవర్గం దగదర్తి గ్రామంలో నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి పింఛన్లు రాక ఇబ్బంది పడుతున్న మహిళలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో ఈ రోజు కావలి నియోజకవర్గంలో 668 మంది మహిళలకు పింఛన్లు రావడం చాలా సంతోషకరమన్నారు. కూటమి ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ పథకంతో రైతన్నల కుటుంబాల్లో వెలుగు నింపుతోందన్నారు. నియోజకవర్గంలో ప్రతి రైతుకు అండగా ఉంటానని, దగదర్తి మండలంలో రైతుల కళ్లల్లో ఆనందం కనిపిస్తుందన్నారు. దగదర్తి మండలాన్ని అభివృద్ది పథంలో నడపడమే నా ధ్యేయం. డీఎం ఛానల్, డీఆర్ ఛానల్ అభివృద్ధికి శ్రీకారం చుట్టాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన రోడ్లకు శ్రీకారం చుట్టాం, పేదల సేవే తన ధ్యేయమని వెల్లడించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గిరిజన కాలనీలో ప్రతి ఒక్కరికి కాలనీ, పొలాలకి పట్టాలి ఇచ్చే విధంగా కృషి చేస్తా అన్నారు. ప్రతి కుటుంబానికి భరోసా కలిగించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మండల అధికారులు రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడే 1,86,368 మంది రైతులకు అన్నదాత సుఖీభవ నగదు జమ



**నెల్లూరు అగ్రికల్చర్, ఆగష్టు 1, ప్రభాతవార్త :** రైతన్నకు వ్యవసాయ పెట్టుబడి కింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాయం అందించాలన్న తలంపుతో చేపట్టిన పథకాల కింద, నేడు రైతుల అకౌంట్లో నగదు జమ కానుంది. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా పీఎం కిసాన్ యోజన, అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా ఒక్కో రైతుకు మొదటి విడతగా రూ.7వేలు ప్రభుత్వాలు అందించ నున్నాయి. ఒక రైతు కుటుంబానికి ఏడాదికి కేంద్ర ప్రభుత్వం 6 వేలు రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.14వేలు కలిపి రూ.20వేలు రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేస్తారని జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ పి.సత్యవాణి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం అన్నదాత సుఖీభవ పథకం కింద 1,86,368 రైతు కుటుంబాలకు సాయం అందుతుందని తెలిపారు. కౌలు రైతు ధృవీకరణ పత్రం కలిగిన, భూమి లేని కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 10 వేలు చొప్పున రెండు విడతలుగా వారి ఖాతాల్లో ఏడాదికి రూ.20వేలు జమ చేస్తారని ఆమె వెల్లడించారు. మొదటి విడతలో అర్హత పొందని రైతులు, ఎన్‌పీసీఐ లింకు, భూమి పట్టాకు ఆధార్ లింకు సరి చేసుకుంటే రెండవ విడతలో నగదు జమ అవుతుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

### సింహపురి వైద్య సేవా సమితి జయభారత్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**తోటపల్లిగూడూరు, ఆగష్టు 1, ప్రభాతవార్త :** మండలంలోని నరుకూరు గిరిజన కాలనీల్లో శుక్రవారం సింహపురి వైద్య సేవా సమితి జయభారత్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అవసరమైన చికితలు జరిపి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. గిరిజనులకు హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జయ భారత్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ గురు ప్రసాద్, స్థానిక నేత అన్నం శ్రీనివాసులు, ఎంపీటీసీ కొణతం రఘుబాబు, సూరిబాబు, వార్డు సభ్యురాలు కల్పన, నావూరు వెంకయ్య, యానాదుల హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్టు కార్యదర్శి పొట్లూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి , సంక్షేమం రెండు కళ్ళు

– రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి 'ఆనం'



**ఆత్మకూరు, ఆగస్ట్1, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు అని రాష్ట్ర దేవాదాయ- ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలో ని 20వ వార్డులో ఎన్‌టిఆర్ భరోసా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జి.సతీష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్‌లతో కలిసి మంత్రి ఆనం రామానారాయణరెడ్డి పాల్గొన్నారు .ఈసందర్భంగా నూతనంగా మంజూరైన స్పౌజ్ పెన్షన్లను ఆయా లబ్ధిదారులకు అందజేసి వారి ఆనందంలో మంత్రి పాలు పంచుకున్నారు. ఈసందర్భంగా ఆప్రాంతంలోని మహిళలు మంత్రికి ఎదురేగి గుమ్మడికాయలతో దిష్టితీసి ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పొందుతూ మరణించిన వారి విషయంలో స్పౌజ్ పెన్షన్లను ఈనెల నుండే అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ పేదవారి సంక్షేమానికి కట్టుబడి ప్రతినెలా 1వ తేదీ నాడే పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. రాష్ట్రాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. సూపర్‌సిక్స్ హామీలనఉ అమలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఈనెలలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచితప్రయాణం వంటి హామీలను అమలు చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి జోనల్ ఛైర్మెన్ సురేష్‌రెడ్డి, ఎపి ఎన్‌ల్యాండ్ వాటర్ వేస్ ఆధారిటీ బోర్డ్ ఛైర్మెన్ డాక్టర్ జె.శివప్రసాద్, ఆర్‌డిఒ పావని, పలువురు పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఇది నాకు జీవితాంతం మరిచిపోలేని గౌరవం- బీజేపీ కార్యకర్త చిలకా ప్రవీణ్ కుమార్



**నెల్లూరు, ఆగష్టు 1, ప్రభాతవార్త –వైద్యం :** ఒక బీజేపీ కార్యకర్తగా నేను వ్యక్తిగతంగా ఎదుర్కొన్న విషాధ సమయంలో కేంద్రమంత్రి పియూష్ గోయల్ పంపిన శోకసంతాప లేఖ నాకు మానసికంగా ఎంతో బలానిచ్చింది. ఇది కేవం ఒక లేఖ కాదు, నాకు వచ్చిన అత్యంత గౌరవమైన గుర్తింపు. ఈ గౌరవాన్ని నేను జీవితాంతం గుర్తు పెట్టుకుంటాను అని బీజేపీ కార్యకర్త చిలకా ప్రవీణ్ కుమార్ భావోద్వేగంగా పేర్కొన్నారు. చిలకా రాధిక, ప్రవీణ్ కుమార్ భార్య ఇటీవల అకాల మరణం చెందగా, ఈ విషాధ సమయంలో పీయూష్ గోయల్ స్వయంగా సంతాప లేఖ పంపడం బీజేపీ నాయకత్వం కార్యకర్తల పట్ల కలిగిన మానవీయతకు ఆత్మీయతకు నిదర్శనమని ఆయన తెలిపారు. లేఖలో గౌరవ కేంద్ర మంత్రి మా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ భరించలేని లోటును తట్టుకునే ధైర్యాన్ని దేవుడు మీకుఇవ్వాలని ప్రార్థిస్తున్నాను అని పేర్కొంటూ పెద్దకర్మ రోజున వ్యక్తిగతంగా హాజరు కావాలన్న తపన ఉన్నప్పటికి, అధికారిక బాధ్యతల వల్ల రాలేకపోయిన విషయాన్ని ఎంతో హృద్యంగా తెలియజేశారు. ఆ మాటలు నన్ను ఎంతో తాకాయి అని అన్నారు. ఈ లేఖ నా బాధను పంచుకున్నట్టుగా, నాకు ఒక కుటుంబ సభ్యుడిలా తోడుగా నిలిచినట్టుగా అనిపించింది. ఇదే బీజేపీ విశిష్టత. పార్టీ అంటే కేవలం ఓ సంస్థ కాదు, అది ఒక కుటుంబం. కార్యకర్తలు పార్టీకి పునాదులు, వారి కష్టసుఖాల్లో పార్టీ నాయకత్వం అండగా ఉంటుందని ఈ సంఘటన మరోసారి నిరూపించింది అని ప్రవీణ్ కుమార్ తెలిపారు. పీయూష్ గోయల్ గారి లాంటి కేంద్ర మంత్రుల నుంచి ఒక కార్యకర్తగా నాకు లభించిన ఆదరణ, నా బాధను పంచుకున్న మానవతా దృక్పథం, పార్టీని చూసి నా దృక్పథాన్ని మరింత బలపరిచింది. కార్యకర్తలు కేవలం ఓటు యంత్రాలు కాదు– వారు బీజేపీ కుటుంబంలోని కీలక సభ్యులు అనే తత్వం ఈ లేఖలో ప్రతిఫలించింది. ఇటువంటి ఆదరణ నాకు జీవితాంతం ప్రేరణగా నిలుస్తుంది అని భావోద్వేగంతో చెప్పారు.

